RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 గురువారం 17 అక్టోబర్ 2024

Digital Edition

## ఐఏఎస్ ల పిటిషన్ కొట్టివేత

### తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ అధికారులకు దక్కని ఊరట



మన సాక్షి గొంతుక డెస్క్ డీవోపీటీ ఉత్తర్వులపై ఐఏఎస్ అధికారులు వాణి ప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, సృజన, శివశంకర్, హరికిరణ్ కు తెలంగాణ హైకోర్టులోనూ ఊరట దక్కలేదు.డీవోపీటీ ఉత్తర్వులపై ఐఏఎస్ అధికారులు వాణి ప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, సృజన, శివశంకర్, హరికిరణ్ కు తెలంగాణ హైకోర్టులోనూ ఊరట దక్కలేదు. రిలీవ్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న ఐఏఎస్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.ట్రైబ్యునల్లో నవంబరు 4న విచారణ ఉందని, అప్పటి వరకు రిలీవ్ చేయవద్దని ఐఏఎస్ తరపు న్యాయవాది కోరారు. స్టే ఇస్తూ పోతే ఈ అంశం ఎన్నటికీ తేలదని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. వివాదాన్ని తేలుస్తాం.. ముందు కేటాయించిన రాష్ట్రాల్లో చేరాలని ధర్మాసనం అభిప్రాయపడింది. "మీరంతా బాధ్యతాయుతమైన అధికారులు.. ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దు. ఎవరు ఎక్కడ పనిచేయాలనేది కేంద్రం నిర్ణయిస్తుంది. మరోసారి పరిశీలించాలని డీవోపీటీని ఆదేశించమంటారా? అని ధర్మాసనం అడిగింది. రిలీవ్ చేసేందుకు 15 రోజుల గడువు ఇవ్వాలని రెండు రాష్ట్రాలు డీవోపీటీని కోరాయని ఐఏఎస్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత పదేళ్ల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని వాదనలు వినిపించారు. క్యాట్ తుది తీర్పు ఇచ్చే వరకు రిలీవ్ చేయవద్దని కోరారు.

## సీఎం బాధ్యత ముళ్ల కిరీటం మే



మన సాక్షి గొంతుక డెస్క్ జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. అయితే.. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని.. ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు."ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను" అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జహీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

## ఫోన్ సంభాషణ రాజకీయ వివాదం...



మన సాక్షి గొంతుక డెస్క్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆమె మామ జగన్ మోహన్ రెడ్డి మధ్య మరోసారి మాటల యుద్ధం స్టార్ట్ అయింది. భూమా అఖిలప్రియ నంద్యాల పర్యటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. అయితే, ఎమ్మెల్యే అఖిలప్రియ నంద్యాలలో ఉన్న విజయ పాల డైరీ పరిశ్రమను (మంగళవారం) ఆకస్మికంగా తనిఖీలు చేసింది. డైరీలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు ఉండటంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేసింది. వెంటనే జగన్ ఫోటోలను తొలగించి.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటోలను పెట్టాలని ఆదేశించింది. ఇక, మాజీ సీఎం ఫోటోలు పెట్టిన సిబ్బందిపై మండిపడింది. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ శిలాఫలకాన్ని తొలగించి మురికి కాలువలో పడేసిన వారిని వదిలేదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిల ప్రియ వార్నింగ్ ఇచ్చారు.అయితే, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వచ్చిన విషయం తెలుసుకున్న విజయ పాల డైరీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఆమెకు కాల్ చేశారు. తన సీటులో ఎలా కూర్చుంటావని అఖిలప్రియను క్వశ్చన్ చేశారు. సిబ్బంది కూర్చోమంటేనే కూర్చుకున్నానని ఆమె సమాధానం ఇచ్చింది. జగన్ అంతటితో ఆగకుండా.. తనను అడగకుండా కూర్చోడానికి నువ్వెవరంటూ సీరియస్ అయ్యారు. గతంలో మా కుర్చీలో మీరు కుర్చేలేదా అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే ప్రశ్నించారు. బెదిరిస్తున్నావా.. నన్ను కుర్చీలో నుంచి కదపండి చూద్దామని భూమ అఖిల ప్రియ సవాల్ చేశారు. ఈ ఫోన్ సంభాషణ ఒక్కసారిగా రాజకీయ వివాదానికి దారి తీసింది.

## పుణ్యక్షేత్రాలను

### సందర్శించేందుకు ప్రత్యేక రైలు



మన సాక్షి గొంతుక డెస్క్ కర్ణాటకలోని పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు డిసెంబర్ 5న భారత్ గౌరవ్ సౌత్ స్టార్ రైల్ ను ఏర్పాటు చేసినట్లు టూర్ టైమ్స్ రీజనల్ మేనేజర్ రమేష్ అయ్యంగార్, సౌత్అర్ రైల్ ప్రొటెక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ తెలిపారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే టూర్ పోస్టర్ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. మార్గశిర మాసం సందర్భంగా నవ బృందావనం, గోకర్ణ, మురుడేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హొరనాడు, ధర్మస్థల, కుకి సుబ్రహ్మణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కోటేలను సందర్శించడానికి 9 రోజుల పాటు యాత్ర కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

## బిల్డర్లను బెదిరించేందుకే హైడ్రా..

### హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోయింది

**మన సాక్షి గొంతుక డెస్క్**



హైడ్రాను అడ్డు పెట్టుకుని బిల్డర్లు,వ్యాపారవేత్తల నుంచి రేవంత్ సర్కార్ వసూళ్లకు పాల్పడుతోందన్నారు బీఆర్ఎ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే, సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రినా? లేక బీజేపీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ దిక్కుమాలిన పాలన వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది అంటూ ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణభవన్లో ఎమ్మెల్సీలతో కేటీఆర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణభవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'బిల్డర్లను బెదిరించేందుకే హైడ్రాను తీసుకువచ్చారు. వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రాను తీసుకొచ్చింది. హైడ్రా పేరుతో వసూలు జరుగుతున్నాయని ఎంఐఎం వాళ్ళు కాంగ్రెస్ నేతలను కొట్టారు. అఖిలపక్షం సమావేశం కాదు.. మూసీ పరివాహక ప్రాంతంలో ప్రజలతో మీటింగ్ పెట్టాలి. పార్టీల అభిప్రాయాలు కాదు.. ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉంది.అక్రమ నిర్మాణమైతే.. నా ఫాంహౌస్ను కూల్చేయండి. పేదల కడుపు కొట్టకుండా మూసీ సుందరీకరణ చేసుకోవచ్చు. మూసీకి పురిట్లోనే గండి కొట్టి.. హైదరాబాద్ వచ్చి సుందరీకరణ అంటున్నారు. దామగుండం నేవీ రాడార్ స్టేషన్ను అమెరికా, యూకే లాంటి దేశాలు వాడటం లేదు. పర్యావరణ ప్రేమికుల సూచన మేరకు కేబీఆర్ పార్క్ చుట్టూ ప్లై ఓవర్స్ ఆలోచనను విరమించుకున్నాం.సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రినా? లేక బీజేపీలో ఉన్నారా?. ఉన్నట్టుండి రేవంత్కు దేశరక్షణ గుర్తొచ్చింది. గతంలో ఆర్మీలో ఏమైనా రేవంత్ పనిచేశాడా?.మూసీ నది పరివాహక ప్రజలకు 50 ఏండ్ల కిందట ప్రభుత్వమేపట్టాలిచ్చి రిజిస్ట్రేషన్లు చేసి ఇచ్చింది. వారి చేత నల్లా బిల్లు, కరెంట్బిల్లు కట్టించుకుంది. మూసీ సుందీరకరణ, హైడ్రా ఏదైనాకావొచ్చు.. ఏదైనా సరే.. నిర్దిష్టమైన ఆలోచన, పద్ధతి, ప్రణాళికలేదు. మూసీ పేరిట జరుగుతున్న దోపిడీ ఏదైతే ఉందో దాన్నివివరంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం. దిక్కుమాలిన పాలన వలనహైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. సీఎం దివాలాకోరుమాటల వలనే అప్పు పుట్టడం లేదని మంత్రి తుమ్మలగుర్తుంచుకోవాలి. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు బీఆర్ఎస్ఎమ్మెల్యేలు అడ్డంగా ఉంటారు. కాంగ్రెస్ హయాంలోనేఅనుమతిలిచ్చి.. ఇప్పుడు కూల్చుతున్నారని డిప్యూటీ సీఎంకుతెలియదా?. మోదీని చూస్తే.. రేవంత్ రెడ్డికి హడల్. సంక్షేమపథకాలకు లేని నిధులు హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకుడబ్బులు ఎక్కడివి?' అంటూ ప్రశ్నించారు.

## రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి తుమ్మల.

**మన సాక్షి గొంతుక డెస్క్**




త్వరలో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 చొప్పున అందించబోతున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. నల్లగొండలోని ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్లో ఐకెపీ, పత్తి కొనుగోలు కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ప్రారంభించారు.త్వరలో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 చొప్పున అందించబోతున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు.నల్లగొండలోని ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్లో ఐకెపీ, పత్తి కొనుగోలు కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ప్రారంభించా ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఏడాది నుండే పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు.త్వరలో ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా ఇస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పంటల బీమా పథకాన్ని, ఈ ఏడాది నుండే అమలు చేస్తామని చెప్పారు. ఈ నెలాఖరు వరకు 2లక్షల లోపు రుణం ఉన్నా నాలుగు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. వచ్చే నెల నుంచి 2లక్షల పైగా రుణం ఉన్న వారికి దశల వారీగా రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ఈ ఏడాదే రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని తెలిపారు. వరి, పత్తి రైతులకు ఇబ్బంది కలుగకుండా మద్దతు ధర మేరకు కొనుగోలు జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు.తేమ పేరుతో రైతులను అధికారులు ఇబ్బందులు పెట్టవద్దని, రైతులు కూడా తేమ శాతం మేరకు ధాన్యం, పత్తి దిగుబడులు ఉండేలా చూసుకుని మార్కెట్కు తీసుకురావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. ఐదేళ్లలో 9 లక్షల ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగు లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

# ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన

## ముదిరాజ్ బిడ్డ మేఘనను అభినందించిన సంఘం నేతలు

**మన సాక్షి గొంతుక /షాద్ నగర్**



ఆల్ ది బెస్ట్ మేఘన! షాద్ నగర్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్, అందే పైలయ్య, షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ, అందే జంగరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య తదితరులు పేద విద్యార్థిని మేఘనను అభినందించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన భైరమోని రమేష్,మంజుల దంపతుల కుమార్తె అయిన మేఘన ఎంబిబిఎస్ సీటు సాధించడం చాలా గొప్ప విషయమని అందే బాబయ్య చెప్పారు.ఈ సందర్భంగా, మేఘనను సన్మానించి శాలువా వేసి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు మంగ వెంకటేష్, అందే పైలయ్య, శ్రీధర్ వర్మ, అందే జంగరాజు, సంద శ్రీను, కార్కొండ అంజి, కొండే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు



అక్టోబర్ 16 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఆరోగ్యమే మహా భాగ్యం అని పెద్దలు చెప్పిన మాట అక్షర సత్యమని అన్నారు,ప్రతి ప్రాణికి ఆహారం ముఖ్యమని ఆహారం లేకపోతే జీవం ఉండదు అని అన్నారు,స్వామి వివేకానంద వారి ఉపన్యాసంలో కూడా ఆకలితో ఉన్న వాడికి ముందు అన్నం పెట్టు తరువాతనే ఏదైనా చెప్పు అన్న మాటలను గుర్తు చేశారు,మనిషి అయినా ఇతర జీవాలు అయినా ఆహరం సరిగ్గా తీసుకోకపోతే ఎదుగుదల ఉండదు అని అన్నారు,ప్రతి ఒక్కరూ మెరుగైన ఆహారం తీసుకుంటేనే అందుకు తగ్గట్టుగా పని చేస్తారని అన్నారు,నేటి యువత జంక్ ఫుడ్ కి అలవాటు పడుతున్న తరుణంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు, మంచి బలవర్ధకమైన పోషకాలు పుష్కలంగా వుండే ఆహారాన్ని తీసుకోవాలని కోరారు,



**సిద్దిపేట్ ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిమహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి హరీష్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, నవీన్ కుమార్ రెడ్డి హరీష్ రావుకు అందమైన భవిష్యత్తు మరియు ఆయురారోగ్యాలతో సుదీర్ఘమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు.**

# నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వొస్తున్న వరద నీరు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి యన్.లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు శ్రీశైలం ప్రాజెక్టు నుండి కొనసాగుతున్న వరద 4 గేట్లు ఐదు అడుగుల మేర పైకి ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్న అధికారులు ఇన్ ఫ్లో : 76,555 క్యూసెక్కులు.ఔట్ ఫ్లో : 76,555 క్యూసెక్కులు.ప్రస్తుత నీటి మట్టం : 590.00 అడుగులు పూర్తి స్థాయి నీటి మట్టం : 590.00 అడుగులు.ప్రస్తుతం ప్రాజెక్టు లో నీటి నిల్వ : 312.0450 టీఎంసీలు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం : 312.0450.

# ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదు.



మా నాయకుడు మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల ఎమ్మెల్యే ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ పై కేసులు పెట్టడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

కేటీఆర్ కి కేసులు కొత్త కాదుబీ ఆయన రాజకీయ జీవితమే ఉద్యమంతో మొదలైంది.ఉద్యమ సమయంలో కేసీఆర్ గారి నాయకత్వంలో వందల కేసులు ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కేటీఆర్ గారిది.ఉట్నూర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ పై అక్రమ కేసు నమోదు చేయడంపై బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంలో వారు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం తప్పు. మీరు పాలన గురించి మరచిపోయారు. మీ రాజకీయ కక్షసాధింపు చర్యలను ప్రజలు గ్రహిస్తున్నారు. కేసులు బనాయించడంలో ఉన్న శ్రద్ధ ఎన్నికల్లో ఇచ్చినా ఆరు గ్యారంటీలపై లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నాయని" మండిపడ్డారు.ప్రజల అభ్యంతరాలు ప్రతిపాదించడంలో మేము ఎప్పటికీ వెనక్కి తగ్గబోము.

# సిఐ ని సన్మానించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్

అక్టోబర్ 16 మన సాక్షి గొంతుక



ఆత్మకూర్(ఎం)మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సీఐ సోలోమన్ రాజు నీ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పాత్రికేయ మిత్రులు సహకరించాలని కోరారు,ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన జర్నలిస్టులు వారది గా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య,ఎ ఎస్సై సైదులు,టిజేయు ఆత్మకూరు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు, ఉపాధ్యక్షుడు షేక్ అజీజ్,గౌరవాధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, కార్యదర్శి పొనగాని సతీష్, మహిళా కన్వీనర్ దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన

# విద్యార్థులను అభినందించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మన సాక్షి గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



మధ్యతరగతి కుటుంబంలో పుట్టి గురుకుల పాఠశాలలో సీట్లను పొంది ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గురుకుల పాఠశాలలో చదివి ఉన్నత విద్యలో రాణించిన వారిని అభినందించారు.

వివరాల్లోకి వెళితే:

కుత్బుల్లాపూర్ 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్‌లో నివాసముండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాగి రామకృష్ణ ముదిరాజ్, లావణ్య దంపతులు జిరాక్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరికి స్వాతి, తరుణ్ తేజ్, శ్వేత అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉన్నత విద్య ద్వారా తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చాలనే దృఢ నిశ్చయంతో వీరు చదువుతున్నారు.

రాగి స్వాతి: అంకిరెడ్డిపల్లి గర్ల్స్ గురుకుల క్యాంపస్‌లో ఆరవ తరగతి సీటు పొంది అక్కడే ఇంటర్మీడియట్ వరకు చదివి, ఏ గ్రేడ్‌తో జేఎన్టీయూ, సంగారెడ్డిలో బీ.టెక్ (సి.ఎస్ఎం) సీటు సాధించింది.

తరుణ్ తేజ్: తుర్కపల్లి క్యాంపస్‌లో ఏడవ తరగతి సీటు సాధించి, అక్కడే పదవ తరగతి పూర్తిచేసుకుని, మహేశ్వరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు.

రాగి శ్వేత: కుత్బుల్లాపూర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి సీటు సాధించి, అక్కడే పదవ తరగతి పూర్తి చేసుకోగా, ప్రస్తుతం ఘట్కేసర్‌లోని గురుకుల గర్ల్స్ క్యాంపస్‌లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తోంది.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని నిరుపేద విద్యార్థుల కలలను నెరవేర్చాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు గురుకుల పాఠశాల సంఖ్యను పెంచి, పౌష్టికాహారంతో కూడిన విద్య అందించారని" చెప్పారు. అలాంటి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు, భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన కోరారు.

# తల్లీకూతుళ్లకు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు




మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో మంచి స్నేహితుల్లా గడిపిన తల్లీకూతుళ్లు, రౌతు పద్మ, అలేఖ్య పటేల్, ఒకే ఏడాది పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఒక విశేషం. తల్లి పద్మ, పెళ్లయిన 12 ఏళ్ల తర్వాత చదువు ప్రారంభించి లెక్చరర్ ఉద్యోగం సాధించిన ఘనతవహించగా, కూతురు అలేఖ్య చిన్న వయసులోనే చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉద్యోగం పొందింది.పద్మ విజయం: పెద్ద కుటుంబంలో చిన్న కోడలైన పద్మ, పెళ్లైన తరువాత 12 ఏళ్లు గడిచినా చదువు పట్ల ఆసక్తిని కోల్పోలేదు. భర్త రమేష్ ప్రోత్సాహంతో తిరిగి చదువు ప్రారంభించి, డిగ్రీ, బీఈడి, ఎంఈడీ, నెట్ అర్హతలను సాధించింది. ఎట్టకేలకు టీఎస్‌పీఎస్‌సీ ద్వారా రెసిడెన్షియల్ కాలేజీలో పీజీటీగా ఎంపికై, ఇప్పుడు సిరిసిల్ల జిల్లా చిన బోనాలలో పీజీటీగా సేవలందిస్తోంది.అలేఖ్య సాధించిన ఘనత: తన తల్లితో పోటీ పడి చదువుకున్న అలేఖ్య, టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. 21 ఏళ్ల వయసులోనే చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా (సీడీపీవో) నియమించబడింది. తన చిన్న వయసులోనే పెద్ద హోదాలో చేరడం గర్వకారణమని తెలిపిన అలేఖ్య, తన లక్ష్యం ఐఏఎస్ సాధించడం అని చెప్పింది.విజయాల వెనుక రమేష్ పాత్ర: పద్మ భర్త రమేష్ ఆమెను చదువులో ప్రోత్సహించడం వల్లే తల్లి కూతుళ్లిద్దరూ ఈ స్థాయికి చేరగలిగారని చెప్పుకుంటారు. అతని అండతోనే వీరిద్దరూ ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకున్నారని సంతోషంగా తెలియజేస్తారు.తల్లీ కూతుళ్లు తాము గడిపిన స్నేహం, చదువులో ప్రోత్సాహం, జీవితంలో గెలిచిన విజయాలు ఎంతోమంది కోసం స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

# సిపిఎం 8 వ మహాసభలు జయప్రదం చేయండి

అక్టోబర్16 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు(యం) సిపిఎం మండల 8వ మహాసభ ఈ నెల 19/10/2024 శనివారం రోజున ఎమ్మెస్సార్ గాడెన్స్ లో నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయండి,ఈ సందర్భంగా మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన మహా సభ నుండి నేటి వరకు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆత్మకూర్ మండలం లో అపష్కృతంగా ఉన్న అనేక సమస్యలు పరిష్కారం కోసం సీపీఎం అనేక క్రియాశీల పోరాటాలు నిర్వహించింది ప్రజా సమస్యలు తెలుసుకొవడం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి ఇంటింటి సర్వేలు నిర్వహించి ప్రజల వ్యక్తిగత సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అనేకసార్లు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలను సమీకరించి అనేక పోరాటాలు నిర్వహించింది సీపీఎం.ఈ ప్రాంతంలో త్రాగు నీరు,సాగు నీరు అవసరాలు తీరే పరిస్థితి లేదు అందువల్ల బసవపురం రిజర్వైవు నుంచి బునది గానీ కలువ పూర్తి చేసి గోదావరి నీళ్ళు అందించలనీ అదే విధంగా బిమలింగం కాల్వ మూసీ నీళ్ళ బదులు గోదావరి నీళ్ళు అందించాలి,ఈ ప్రాంత యువతకు ఉపాధి కొరకు పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ మహాసభ సందర్భంగా సీపీఎం డిమాండ్ చేస్తుంది,ఈ మహాసభకు ముఖ్య అతిథిలు సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎండీ జహంగీర్ సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కామ్రేడ్ కల్లూరి మల్లేశం హదరవుతున్నరు,ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య,తిమ్మాపురం గ్రామశాఖ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి,కందడి వెంకట్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు,

# రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం లో అన్నదానం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా బిలీవర్స్ ఈస్టన్ చర్చ్ జనగాం వారి ఆధ్వర్యంలో రెవరెండ్ ఫాదర్ ప్రభాకర్ సిహెచ్ రాజరాజేశ్వరి అనాధాశ్రమం లో ఉన్న వృద్ధులకు మధ్యాహ్నం భోజనం పెట్టి ప్లేట్లు పంపిణీ చేయడానికి దేవుని ప్రేమను తెలియజేశారు.ఇందులో భాగంగా వారు సతీ సమేతంగా వృద్ధులకు స్వయంగా వారి చేతులతో భోజనము పెట్టుట తృప్తిని ఆనందాన్ని కలిగించాయని వారు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ లతా ప్రభాకర్,సుమలత,కనకరాజు,కృపావతి,వెంకన్న ,జీవన్ జాన్ పురుషోత్తం షడ్రక్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు.

# కాటమయ్య రక్షణ కవచాలను సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :**



కల్లు గీత కార్మికుల ప్రాణరక్షణకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ కిట్ల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని గితా కార్మికులకు కిట్లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ..గీతా కార్మికుల సంక్షేమం,రక్షణ కోసం కిట్లు అనేక విధాలుగా దోహదపడుతాయని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే నిత్యం ఏదోక చోట గౌడ కార్మికులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవడానికి గౌడన్నలకు రక్షణ కవచం ఉపయోగ పడుతుందన్నారు.

# ఘనంగా దుర్గ మాత శరన్నవరాత్రుల మహోత్సవం

అక్టోబర్16 మన సాక్షి గొంతుక వలిగొండ మండలం ఆరూర్ గ్రామంలో





టీం బిబివై యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారి చీర వేలం పాటలో పులగళ్ల మచ్చగిరి 61000/- రూపాయలు అమ్మవారి ముక్కుపుడక మెరుగు ప్రమోద్ 25000/- రూపాయలు అమ్మవారి పైసలు దండ సింగరబోయిన కృష్ణ 15000/- రూపాయలు కలుషం కొప్పుల సంతోష్ 10000/- రూపాయలు అమ్మవారి మొదటి చీర బొగరం యాదయ్య 4000/- రూపాయలు,రెండోవ చీర పోలేపాక సునీల్ 6000/- రూపాయలు,మూడోవ చీర చిన్నపాక శ్రీధర్ 8000/- రూపాయలు,నాలుగోవ చీర కొల్లూరి వినోద్ 8000/- రూపాయలు,ఐదవ చీర గ్యారా గణేష్ 8000/- రూపాయలు,అరోవ చీర మీసాల మచ్చగిరి 10000/- రూపాయలు,ఏడోవ చీర బోగారం గణేష్ 11000/- రూపాయలు,ఎనిమిదవ చీర కొప్పుల మధు 15000/- రూపాయలు,తొమ్మిదవ చీర కధుల రాకేష్ 17000/- రూపాయలు వేలం పాటలో తీసుకోవడం జరిగింది.అదేవిధంగా టీంబిబివై సభ్యులు గ్రామ పెద్దలకు చందదారులను సన్మానించండం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టీం బిబివై సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనంటే ప్రజల కష్టాలను తీర్చే కాంగ్రెస్ పార్టీ

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంబండ నాగారం టు కట్కూర్, కేసిరెడ్డి పల్లె టు గోపరాజు పల్లి గ్రామాలకు బిటి రోడ్డు మంజూరు చేయించిన జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి, కొమ్మూరి ప్రతాపరెడ్డి కి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో నియోజకవర్గంలో మట్టి రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆలోచించిపంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్క గారికి తెలియజేసి జీవోను మంజూరు చేయించడంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి చెప్పలేనిదని అన్నారు. వారు జనగామ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం మరింత అభివృద్ధి చెందబోతుందని అన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.



# మండలంలో పలు గ్రామాలలో బజరంగ్ సేన శాఖలు

**మన సాక్షి గొంతుక / మల్యాల ప్రతినిధి**

మల్యాల మండలం ముత్యంపేట లో ఫిబ్రవరి లో నూతనంగా ఆవిర్భావించిన బజరంగ్ సేన యూత్ పలు సేవా కార్యక్రమలు చేస్తూ గుర్తింపు పొందుతూ ముందుకు వెళ్తున్న తరుణంలో మండలం లోని పలు గ్రామాల యువత బజరంగ్ సేన యొక్క విధి విధానాలకు ఆకర్షితులై తమ గ్రామాలలో కూడా బజరంగ్ సేన ను ఏర్పాటు చేస్తామని వ్యవస్థాపకులకు స్వయంగా తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో బజరంగ్ సేన శాఖ లు ఏర్పాటు చేస్తున్న వారికి ధన్యవాదములు తెలిపిన ముత్యంపేట శాఖ సభ్యులు.




# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ దే

**బొమ్మకూరు రిజర్వాయర్ లో ఉచిత చేప పిల్లల పంపిణి**

**ముఖ్యఅతిధిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :గత ప్రభుత్వంలో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్దేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజక వర్గం బొమ్మకూరు రిజర్వాయర్ లో బుధవారం మత్స్య శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాహిత సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు.మత్స్యకారులకు ఆర్థిక భరోసా పెరిగిందని వెల్లడించారు.రాష్ట్రంలోని అన్ని కులవృత్తులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు విడ్డూరం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల సురేందర్ రెడ్డి.**

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేటఅభివృద్ధి ప్రదాత,జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్, అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో బండ నాగరం టు కట్కూర్ ,కేసిరెడ్డిపల్లి టు గోపరాజు పల్లి బీటీ రోడ్లో మంజూరు చేయించిన ఘనత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కొడువటూరుదేవస్థాన చైర్మన్ చల్లా సురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి పంచాయతీ శాఖ మంత్రి సీతక్క తో మాట్లాడి మంజూరు చేపిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా ఎమ్మెల్యే నిధులు తెచ్చిండు మా ఎమ్మెల్యే మంజూరు చేయించుండు అని మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. జనగామ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు మేమే చేశాము మేమే చేశాం అంటున్నారు తప్ప వారు చేసిన అభివృద్ధి ఎక్కడ లేదు అని అన్నారు. స్థానికేతురుడు అయిన పల్లా రాజేశ్వర్రెడ్డి కి జనగామ నియోజకవర్గం నీ అభివృద్ధి చేయాలని పట్టింపు లేదు అని అన్నారు. మునిగిపోతున్న బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని తపన తప్ప అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం ఎమ్మెల్యేకు లేదని అన్నారు. త్వరలోనే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని అన్నారు.

## నాగార్జున సాగర్ నియోజకవర్గం క్రిస్టియన్ రైట్స్

# ఆర్గనైజేషన్ కమిటీ సభ్యుల ఎన్నిక








మనస్సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజషన్ డాక్టర్ బి.పీటర్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ హైదరాబాద్ వారు హాలియ మున్సిపాలిటీ ,పెరురూ రోడు యస్ సి కాలనీ లో , మహోన్నతుని విద్యాలయం నందు నాగార్జున సాగర్ నియోజకవర్గం సేవకులతో సమావేశమైరు టిసిఆర్ఓ తరుపున నాగార్జున సాగర్ నియోజకవర్గం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ప్రెసిడెంట్ గా పేర్ల జాన్ మార్కు ,వైసు ప్రెసిడెంట్ గా మండారి రాములు , జనరల్ సెక్రటరీ గా మేదరీ రాజు పాల్, జాయింట్ సెక్రటరీ గా జర్పుల రవి , ట్రెజరర్ గా సిల్వర్ లంక భాస్కర్,నియమించబడరు. ఈ సందర్భంగా డాక్టర్ బి.పీటర్,మాటలాడుతు తెలంగాణలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను,చర్చీల నిర్మాణాలను,ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న రాయితీలను ,సువార్త ప్రకటన స్వేచ్చను మనకు ఉన్న హక్కులను వినియోగించుకోవాలని ప్రసంగించారు. ఈ సమావేశనికి పాస్టర్ :దాసన్న , పాస్టర్: రవి పాల్ , పాస్టర్ :ప్రశాంత్ , పాస్టర్ :నంద్యాల ఏలిషారావు, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు, పాస్టర్ :అజార్యా , నక్కల లింగారెడ్డి మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం పాల్గొన్నారు.


## మార్కెట్ కమిటీ చైర్మన్ కు లంబాడి

# విద్యార్థి సంఘ నాయకుల శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన బనుక శివరాజ్ యాదవ్ ని లంబాడి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు

# నూతన జంటను ఆశీర్వదించిన బేజాడి బీరప్ప



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు ఈర్ల నవీన్ కుమార్ సోదరుడు ఈర్ల అనిల్ కుమార్–అఖిల ల వివాహానికి భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా నాయకులు,కార్యకర్తలతో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప హాజరై నూతన వధువరులను ఆశీర్వదించడం జరిగింది.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## పాల్గొన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్





మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి,గానుగుపహాడ్ గ్రామాల్లో పిఎసిఎస్ సెంటర్ ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు సన్న వడ్లకు మద్దతు ధరపై క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,జనగామ పిఏసిఏస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,సిఇఒ రామ్మోహన్,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,చీటకోడూర్ పిఏసిఏస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు,సుంకరి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి, బంగిమఠం నాగభూషణం,జనగామ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్,పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బండ్రు సిద్ధులు,రేపాల కోటేశ్వరరావు,సంకటి యాదగిరి, అంబాల సంపత్,సంకటి రామచంద్రం,నాగరాజు,వంచ భాస్కర్ రెడ్డి,గండికోట మహేష్,జనగామ మండల యూత్ నాయకులు ప్రకాష్ యాదవ్,రఘు,పృధ్విరాజ్, హమాలి సంఘం అధ్యక్షులు శానబోయిన గణేష్,బండ నరసింహులు,వెంకటేష్,మధు,గానుగు పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర యాదగిరి,మాజీ ఉప సర్పంచ్ రవీందర్,మాజీ ఎంపీటీసీ రాములు,నరసింహారెడ్డి,మారబోయిన ప్రకాష్,ఆనంద్,గోనేల మల్లేష్,ఆంజనేయులు,సిద్ధప్ప,రెడ్డబోయిన నరసయ్య కమలాకర్,యాసిన్,చింటూ,మధు,రవి,కార్తీక్,మల్లయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణ కేంద్రంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ శ్రీ దుర్గామాత మరియు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లులను దర్శించుకొని తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు.వారితో పాటు జనగామ జిల్లా ఓబీసీ చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్,ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్,జాయ మల్లేష్,మోర్తాల ప్రభాకర్,సలేంద్ర శ్రీనివాస్ యాదవ్,యాసారపు పరుశరాములు,బాల్దే మహేందర్,జనగామ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**మన సాక్షి గొంతుక పతినిధి/జనగామ:**



# అంజన్న ప్రసాదంలో విజయ డైరీ నెయ్యి వినియోగం



మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి మల్యాల మండలం ముత్యంపేట– కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ప్రసాదం నిమిత్తం బుధవారం విజయ డైరీ వారి నుండి మొదటి విడతగా 1995 కేజీల నెయ్యిని కొనుగోలు చేయడమైనది. ఈ నెయ్యికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ధరను బిల్లులు చెల్లింపులు చేయబడునని ఆలయ కార్యనిర్వాహణాధికారి రామకృష్ణారావు తెలిపారు.

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్

# విడుదలకై శాంతియుత ర్యాలీ నిరసన



మన సాక్షి గొంతుక, అక్టోబర్ 16. (చెన్నూర్)మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐక్య విద్యాసంఘాల ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని మంచిర్యాల ఐబి చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో సంఘం నాయకులు మరియు ట్రాస్మా నాయకులు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల చదువుతున్నటువంటి పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి తక్షణమే రేవంత్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరడం జరిగింది. లేనియెడల విద్యార్థి సంఘాలు మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో యాజమాన్యాలు మరియు తస్మా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు జిమ్మిడి గోపాల్, సన్నీ గౌడ్, జిల్లల శ్రీకాంత్, జాగిరి రాజేష్, రేగుంట క్రాంత్ కుమార్, రాజేంద్రప్రసాద్, వెంకటేష్, తిరుపతి, డిగ్రీ కళాశాల సంఘం రాష్ట్ర నాయకులు నరసయ్య, మల్లయ్య, కు దారి చంద్రమోహన్ గౌడ్, శ్రీనివాస, రాజ్, పల్లె భూమేష్, ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రేగళ్ల ఉపేందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వైస్ చైర్మన్

## ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ, లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో హాలియా వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గా తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ గా కాలసాని చంద్రశేఖర్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు నల్గొండ జిల్లా పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## జగిత్యాల పోలీసు వారి ఆధ్వర్యంలో వాలీ బాల్ టోర్నమెంట్

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ కు మల్యాల పోలీస్ సర్కిల్ లోని మూడు మండలాలు మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాల నుండి ప్రతి మండలం నుండి రెండు వాలీబాల్ టీం లు మల్యాల పోలీస్ స్టేషన్ దగ్గరలో గురువారం రోజున ఉదయం 08:00 గంటలకు నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొనే టీం నుండి ఒక టీం ను జగిత్యాలలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ కు సెలెక్ట్ చేసి మల్యాల పోలీస్ సర్కిల్ తరపున పంపబడును. కావున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఇట్టి వాలీబాల్ టోర్నమెంటును విజయవంతం చేయగలరని ఎస్. ఐ నరేష్ కుమార్ తెలిపారు.